01ATP04FF_01ATP04FF.qxd 04-12-2022 PM 11:59 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 05 డిసెంబర్ 2022 పేజీలు : 04

ఉచిత సేవలకు గ్రహణం

❖ వ్యాట్ పేరుతో దోపిడి
❖ పెట్రోల్ బంకులో కనిపించని వినియోగదారుల సేవలు
❖ నిర్వాహకుల నిర్లక్ష్యం అధికారుల వైఫల్యం

"పెట్రోల్, డీజల్ బంకుల్లో వినియోగదారులకు అందిస్తున్న ఆరు ప్రామాణిక ఉచిత సేవలకు గ్రహణం పట్టింది. పెట్రోల్, డీజల్ కొనుగోలు చేస్తున్న వినియోగదారులు వ్యాట్ రూపంలో 'రుసుము' చెల్లిస్తున్నప్పటికీ నిర్వాహకులు అందించాల్సిన సేవలు మాత్రం అటకెక్కాయి. వినియోగదారులకు అందాల్సిన సేవలపై అవగాహన లేకపోయినప్పటికీ వాటిని అందించాల్సిన బాధ్యత నిర్వాహకులకు ఉప్పప్పటికీ...ఉచిత సేవలను మరుగున పెడుతున్నారు. వినియోగదారుల సేవలు, పెట్రోల్, డీజల్, ప్రామాణికతనుపర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వినియోగదారులను మభ్య పెట్టడమే ప్రధాన కారణం."

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 04, ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా 212 పెట్రోల్, డీజల్ బంకులు ఉన్నాయి. అందులో అనంత నగరంలో,చుట్టు ప్రక్కల దాదాపుగా 30 నుండి 40 వరకు ఇంధన కేంద్రాలు నడుస్తున్నాయి. పెట్రోల్, డీజల్ కొనుగోలు దారులకు అందాల్సిన ఆరు ప్రామాణిక ఉచిత సేవలు అందులో భాగంగా స్వచ్ఛ మైన త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ఆపదవేళల్లో ఫోన్ సదుపాయం, వాహనాల టైర్లలో నింపాల్సిన గాలి, ప్రథమ చికిత్స కిట్టు, ప్రమాదాలు జరిగితే నివారించే ఫైర్ కిట్టు మొదలగు సేవలు కనిపించడం లేదు. పెట్రోల్, డీజల్ ధరలు అమాంతం పెరిగిపోతున్న తరుణంలో పన్నుల పేరుతో వినియో గదారులపై 3రకాలైన పన్నులతో ఇంధనం వినియోగదారులపై భారం మోపుతున్నారే తప్ప వారికి అందించాల్సిన ఉచిత సేవలు అందించడంలో నిర్వాహ కులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పవచ్చు. అంతే కాకుండా ప్రతి మీటర్‌పై (ఒక వాహనదారుడి నుండి) వ్యాట్ రూపంలో చెల్లిస్తున్న రుసుముతో బంకుల్లో వినియోగదారులకు కల్పించాల్సిన సౌకర్యాల గురించి చాలా మందికి తెలియదు. ఒకరిద్దరు నిబంధనల పేరుతో ప్రశ్నిస్తే నిర్వాహకులు నిర్లక్ష్యగా సమాధానం చెప్పడమే కాకుండా ఉచిత సవలున్న బంకుల్లో ఉన్నప్పటికీ అవి నేడు దబ్బిస్త పొందే పరిస్థితి నేడు నగరంలో దాపురించింది. జిల్లా వ్యాప్తంగా త్రాగునీరు, మరుగుదొడ్లు, వాహనాల టైర్లకు గాలి నింపడంలో నిర్వాహకులు పూర్తిగా విఫలమయ్యారని చెప్పవచ్చు.అన్ని పెట్రోల్ బంకుల వద్ద వినియోగ దారులకు కొన్ని ఖచ్చితమైన సౌకర్యాలు కల్పించాల్సి ఉటుంది. ఈ సదుపాయాలు ఏ పెట్రోల్ బంకుల్లో కూడా అందించడం లేదని వినియోగదారులు చెబుతున్నటికీ, అధికారులు అటువైపు కనీసం కన్నెత్తైన చూడడం లేదన్న విమర్శలు వ్యక్తమౌతున్నాయి. బంకుల వద్ద స్వచ్ఛమైన త్రాగునీటి వసతి ఉండాలి. ఇందు కోసం బంకు డీలర్ ఆర్‌ఓ యంత్రం, వాటర్ కనెక్షన్ స్వయంగా ఏర్పాటు చేయాలని, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బంకుల్లో వాహనదారులు ప్రజల సౌకర్యార్థం శుభ్రతతో కూడిన మరుగుదొడ్లు, మూత్రశాలలు ఉండాలని కేంద్ర ప్రభుత్వం అదేశించినప్పటికీ పలు చోట్ల వీటిని ఏర్పాటు చేసినా వినియోగించుకునేందుకు నిర్వాహకులు అనుమతి ఇవ్వడం లేదని, వాటిని కూడా వ్యాపార మార్గంగా ఎంచుకుంటున్నారన్న విమర్వలు వ్యక్త మౌతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ఫోన్‌లు వినియోగించుకునే సదుపాయం బంకుల్లో లేకపోవడంపై ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. ట్రైర్లలో గాలిని నింపడానికి, గాలిశాతంతనిఖీ చేసుకోవడానికి అనువుగా బంకుల్లో ఖచ్చితంగా యంత్రాన్ని అందుబాటులో ఉంచాలి. అవి నేడు డబ్బు ఇస్తే గాని పట్టలేని పరిస్థితి. ప్రతి బంకులో ఫిర్యాదు పెట్టే లేదా రిజిష్టర్‌ను అందుబాటులో ఉండాలి అయినప్పటికీ వాటిని ఏ బంకుల్లోను అమలు పరచడం లేదు. పెట్రోల్, డీజల్‌నాణ్యత ప్రమాణాలను తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉన్నప్పటికీ వీటి పరికరాలను వినియోగించడం లేదు.

అధికారుల పర్యవేక్షణ కరువు

బంకుల వద్ద ఎన్నో సౌకర్యాలు కల్పించాల్సిన హక్కులు ఉండి కూడా ఏ ఒక్కటి కూడా కల్పించడం లేదు. ముఖ్యంగా బంకులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన వారి ఇష్టారాజ్యంగా జరుగుతున్నట్లు తెలుస్తున్నది. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు లేరన్న విమర్శలు పెద్ద ఎత్తున వ్యక్తమౌతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వినియోగదారుల హక్కులను పరిరక్షించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

పుట్టపర్తి రాజకీయం గరం.. గరం..

- ఎమ్మెల్యే దుద్దుకుంటకు వ్యతిరేక పవనాలు - వైసీపీ సర్వేలో వెనుకడుగు
- టికెట్ల వేటలో సోమశేఖర్‌రెడ్డి, కడపల శ్రీకాంత్‌రెడ్డి

ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

సోమశేఖర్‌రెడ్డి

కడపల శ్రీకాంత్‌రెడ్డి

ఇంద్రజిత్‌రెడ్డి

అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం ప్రశాంతి నియం పుట్టపర్తి నియోజకవర్గంలో ఉంది. కొత్త జిల్లాలు ఇటీవల ఏర్పాడినప్పుడు పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడింది. పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా వైసీపీ తరుపున దుద్దుకుంట శ్రీదర్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు కావస్తో ంది. పుట్టపర్తి నియోజకవర్గంలో వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఎమ్మెల్యే తమకు అందుబాటులో ఉండడం లేదన్న అభిప్రాయం వైసీపీ క్యాడర్‌లో ఉంది. సొంత వ్యాపార కార్యకలాపాలు, కాంట్రాక్టు పనులతో హైదరాబాద్ తదితర ప్రాంతాల్లోనే ఎమ్మెల్యే ఎక్కువగా ఉంటున్నాడని నియోజకవర్గంలో వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు సరిగా అందుబాటులో ఉండటం లేదని విమర్శలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ సర్వేసుల్లో ఒక అధికారిగా వ్యవహరించి రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వైసీపీ గాలిలో ఎమ్మెల్యే అయ్యారు. ప్రజలను దగ్గరకు తీసుకుని మాట్లాడటం లేదని, ప్రజలు ఎవరైనా సమస్యల సాధన కోసం ఆయన దగ్గరకు వెళ్తే ఒక అధికారి వ్యవహరించినట్లే వ్యవహరించే వారని అభిప్రాయం ఉంది. ఎమ్మెల్యే పనితీరుపై వైసీపీ అధిష్ఠాన వర్గం నిర్వహించిన సర్వేల్లో కూడా జిల్లాలోనే తక్కువ మార్కులు వచ్చిన ఎమ్మెల్యేగా దిద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఉన్నట్లు తెలియవచ్చింది. ఈ పరిస్థితుల్లో పనితీరు మార్చుకుని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని వైసీపీ అధిష్ఠాన వర్గం అక్షింతలు కూడా వేసినట్లు తెలిసింది. కొన్ని నెలల క్రితం వరకు ఎమ్మెల్యే సమీప బంధువు ఒకరు ముఖ్యమైన పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్స్ వద్ద డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ ప్రభావంకూడా ఎమ్మెల్యేపై పడింది. ఈ పరిస్థితుల్లో ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన డానికి ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారు. ఎమ్మెల్యేకు వ్యతిరేక పవనాలు వీస్తున్నప్పటికీ వచ్చే ఎన్నికల్లో సీటు కోసం పార్టీలో ముఖ్య నేతల ద్వారా లాబిన్ చేస్తు న్నట్లు తెలియవచ్చింది. అయితే నియోజకవర్గంలోని 190 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీటితో నింపుతానని జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మిస్తానని తదితర హామీలను ఎమ్మెల్యే ఇచ్చినప్పటికీ ఆచరణలో అమలు కాలేదని విమర్శలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో బరిలో దిగేందుకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చొరవ చూపిస్తున్నప్పటికీ పార్టీ అధిష్ఠాన వర్గం ఏ విధంగా అడుగులు వేస్తుందో అన్నది చర్చనీయాంశంగా మారింది. వచ్చే ఎన్నికల్లో పుట్టపర్తి స్థానం టికెట్టు కోసం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీదర్‌రెడ్డితోపాటు సోమశేఖర్‌రెడ్డి, కడపల శ్రీకాంత్‌రెడ్డి, పాముదుర్తి ఇంద్రజిత్‌రెడ్డిలు కూడా టికెట్టు ఆశిస్తున్నారు. 2014 ఎని ్నకల్లో వైసీపీ తరుపున పోటీ చేసి 6వేల ఓట్లు పై చిలుకు తేడాతో ఓడిపోయిన సోమశేఖర్‌రెడ్డి ఇటీవలకాలంలో పార్టీలో చురుగ్గా ఉన్నారు. నియోజకవర్గంలోని మండలాల్లో పర్యటిస్తూ పాత సంబంధాలను కలుపుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 2014 ఎన్నికల్లో ఒక వైసీపీ నేత తనకు వ్యతిరేకంగా పనిచేయడం వల్లే తక్కువ మెజార్టీతో ఓడిపోయానని లేకుంటే ఆ ఎన్నికల్లోనే గెలిచి ఎమ్మెల్యే అయ్యే వాన్నని సోమశేఖర్‌రెడ్డి తన సన్నిహితుల వద్ద చెబుతున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి నియోజకవర్గంలో చేసినసేవల వల్లే 2014 ఎన్నికల్లో టికెట్టు వచ్చింది. 2014 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత స్తబ్ధతగాఉన్నారు. పార్టీని నమ్ముకుని ఆర్థికంగా కూడా ఇక్కట్లకు గురయ్యారు. ఇటీవల కాలంలో పార్టీ అధిష్ఠాన వర్గంతో సోమశేఖర్‌రెడ్డి కలిసినప్పుడు యాక్టివ్‌గా ఉంటే అభ్యర్థుల ఎంపిక సమయంలో పేరునుపరిశీలిస్తామని చెప్పడంతో సోమశేఖర్‌రెడ్డి మళ్లీ చురుగ్గా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. 2014 ఎన్నికలకు ముందు పుట్టపర్తి నియోజకవర్గంలో సోమశేఖర్‌రెడ్డి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల వల్ల ఇప్పటికీ ఆయన పేరును పలు గ్రామాల్లో చర్చించు కుంటున్నారు. దాదాపు 75 గ్రామాల్లో సొంత డబ్బులతో మంచి నీటి కోసం బోర్లు వేయడం, దాదాపు 30 వేల మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు ఇవ్వడం, ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫా తరహాలో 1200 రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులు అందజేయడం, ప్రార్థనా మందిరాలకు మరమ్మత్తుకు డబ్బులు ఇవ్వడం లాంటి సామాజిక కార్యక్రమాలు సోమశేఖర్‌రెడ్డి చేపట్టినట్లు ఆయన మద్దతు దారులు చెబుతున్నారు. అందులో భాగంగా ప్రస్తుతం పుట్టపర్తి వైసీపీ టికెట్టు రేసులో సోమశేఖర్‌రెడ్డి ఉన్నారు.

మిగతా 4 లో..

ఓటుకు ఉన్న విలువ ప్రజల ఆరోగ్యానికి లేదా..?

పెరుమాళ్ల జీవానందరెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం. వైద్య చికిత్సలు అందజేస్తున్న వైద్య సిబ్బంది

- ఈ లోటు ఎప్పుడు తీరేను
- టిడిపి నేత పిజెఆర్

అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

ఓటుకు ఉన్న విలువ ప్రజల ఆరోగ్యానికి లేదా అని ప్రజల ఆవేదన వైసీపీ ప్రభుత్వానికి కనపడలేదా అని పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. గుంతకల్ నియోజక్వర్గం గుత్తి మండలం బెతాపల్లి గ్రామంలో పిజెఆర్‌సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జీవానందరెడ్డికి స్థానికగ్రామ ప్రజలు శాలువా పూలమాలలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జీవానందరెడ్డి పీర్ల మకనం, వీరబ్రహ్మేంద్రస్వామి వారిని దర్శనం చేసుకున్నారు. వైద్య శిభిరంలో ఉన్నటువంటి రోగులతో ఆప్యాయంగా మాట్లాడి వచ్చిన వారందరికీ వైద్యం ఎలా అందజేస్తున్నారని డాక్టర్‌ని అడిగి తెలుసుకున్నారు. విలేకర్లు సమావేశంలో జీవానందరెడ్డి మాట్లాడుతూ.. పిజెఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామాలలో పేద ప్రజల కోసం ఖరీదైన వైద్యం అందేలా ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నామని, ఈ గ్రామం ఐదోవదన్నారు. 400 మంది రోగులకు ఈ వైద్య శిభిరంలో పరీక్షలు నిర్వహించామన్నారు. ఆపరేషన్లు అవసరమైన వారికి బస్సు ఏర్పాటు చేసి కర్నూలు అమీలియా ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్లు చేయిస్తామన్నారు. రోగులకు వారి సహాయకులకు వచ్చిన వారందరికీ భోజనవసతి ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడ చూసినా ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన వస్తోందన్నారు. పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి ముద్దుల పెట్టుకుంటూ వేల కిలోమీటర్లు నడిచి పేద ప్రజలను మభ్య పెట్టి అధికారం చేజిక్కించుకున్నాక పేద ప్రజల ఆరోగ్యాలను గాలికి వదిలేశారన్నారు. వెయ్యి దాటితే ఆర్గోయశ్రీ ఎక్కడుందన్నారు. ఈ రోజు చూస్తున్నాం చిన్న చిన్న కారణాల వల్ల ఆరోగ్యశ్రీ వర్తించదని అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు .పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్టుగా ఉంది ప్రభుత్వ తీరు. ప్రభుత్వ ఆసుపత్రిలను అభివృద్ధి చేఇస ఉంటే ఆరోగ్యశ్రీ మీద ఆధారపడాల్సిన అవసరం లేదు కదా అన్నారు. వైద్యం చేయించుకోవాలంటే ఆరోగ్యశ్రీ లేక పేద వారు ప్రైవేట్ ఆసుపత్రులలో లక్షలు పెట్టి వైద్యం చేయించుకుంటున్నారన్నారు. పేద వారి ఘోష మీకు వినపడలేదా అన్నారు. ప్రైవట్ ఆసుపత్రిలో దొరికే వైద్యం ప్రభుత్వాసుపుత్రిలో ఎందుకు దొరకదన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో ఇసుక మాఫియా, భూ కబ్జాలు ఎక్కువగా, ఉన్నాయన్నారు. ఇప్పటికైనా తెలుసుకుని పేద ప్రజలకు వైద్యం అందించేలా చూడాలన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, రైతన్నలకు అండగా నిలవాలన్నారు. లేని పక్షంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బేతాపల్లి గ్రామ ప్రజలు, తెలుగు దేశం పార్టీ నాయకులు, పిజెఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కర్నూలులో సీమ గర్జన

- శ్రీభాగ్‌ఒప్పందం, పలు కమిటీల సిఫార్సుల అమలుకై ఐక్య ఉద్యమం
- రాయలసీమ జేఏసి నేతృత్వంలో చారిత్రక పోరాటం
- గర్జనకు రాయలసీమ వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీల సంపూర్ణ మద్దతు

అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

శ్రీభాగ్ ఒడంబడిక, వివిధ కమిటీల సిఫార్సులను అమలు చేయాలని, వికేంద్రీకరణతోనే న్యాయం జరుగుతుందని రాయలసీమ అభివృద్ధి వికేంద్రీకరణ సాధన జేఏసి పిలుపు మేరకు సమరానికి సై అంటూ నేడు (డిసెంబర్5న) కర్నూలులో భారీ బహిరంగ సభ ద్వారా నినదించబోతున్నారు. ఉమ్మడి మదరాసు రాష్ట్రం నుంచి విడిపోయిన తెలుగువారికోసం ఏర్పడిన ఆంధ్రరాష్ట్రానికి రాజధానిగా ఉన్న కర్నూలును, సాగునీటి ప్రాజెక్టుల కోసం భూములను ఐక్య ఆంధ్రప్రదేశ్ కోసం రాయలసీమ వాసులు త్యాగం చేసి దశాబ్దాలు గడుస్తున్నా సరైన న్యాయం జరగని నేపథ్యంలో ఇక త్యాగాల్లేవ్.. గర్జనే అంటూ సీమ జనం తమ గొంతుక వినిపిస్తున్నారు. రాయలసీమ అభివృద్ధి వికేంద్రీకరణ సమితి ఐక్య వేదిక ఆధ్వర్యంలో కర్నూలులోని ఎస్టీ, బిసి, కాలేజీ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ద్వారా కదం తొక్కనున్నారు. త్యాగాల గాయాలతో కునారిల్లుతున్న రాయలసీమకు అధికార, విపక్ష పార్టీలు ఏం చేస్తాయో చెప్పాలని ఇప్పటికే అనే ఉద్యమాలు జరిగాయి. ఈ సభ ద్వారా వికేంద్రీకరణ ఫలాలను రాయలసీమకు అందించాలని ఈ ప్రాంత అభివృద్ధిని కాంక్షిస్తున్న సీమ జనం, మేధావులు, ప్రజా సంఘాలు, సేవా సంస్థలు విద్యార్థి సంఘాలు లక్షలాదిగా తరలివచ్చి భరోసా కోసం ప్రశ్నించబోతున్నారు. ఈ గర్జన కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి సంపూర్ణమద్దతు ప్రకటించి బహిరంగ సభలో పాల్గొంటోంది. శ్రీభాగ్ ఒప్పందం, శ్రీకృష్ణ, శివరామకృష్ణన్, జిఎన్‌రావ్, బోస్టన్ కమిటీలు వికేంద్రీకరణపై చేసిన సూచనలు పరిగణలోకి తీసుకోకుండా, వాటిని నిర్లక్ష్యం చేసి , కేవలం 29 గ్రామాల అమారవతి ప్రాంతాన్ని మాత్రమే అభివృద్ధి చేయాలనే నారాయణ కమిటీ సూచనల ముసుగులో గత ప్రభుత్వం భూములు వ్యాపారం చేసుకుంటూ, వందల ఎకరాల భూములు కారు చౌకగా కొట్టేసి, కోట్లాది రూపాయలు దోచేశారని బలమైన ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఈ గర్జన సభ చారిత్రాత్మకం కాబోతోంది. రాయలసీమ, ముఖ్యంగా అనంతపురం జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సీమ గర్జనకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి జన సమీకరణ చేసి సభ విజయవంతానికి చర్యలు తీసుకున్నారు. ఈ సభ ద్వారా ప్రభుత్వం నుంచి ప్రతిపక్షాల నుంచి సరైన సమాధానం నిర్ణయాలురాకుంటే, మరో ఏర్పాటు వాదానికి మూలకారకులవుతారు అంటూ మేధావులు రైతు ప్రజా సంఘాలు హెచ్చరించాయి. కేవలం న్యాయ రాజధానిని రాయలసీమకు ఇవ్వడానికి కూడా మనసొప్పని వారు, రేపు గొంతు తడుపుకోవడానికి కాసిన్ని నీళ్లు పోస్తారా.. ? అనే ఆందోళనలో సీమ వాసులు ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఇటీవల సుప్రీం కోర్టు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుపై తీవ్రమైన వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకోవడంతోపాటు సీమవాసుల్లో అభివృద్ధిపై ఆశలు చిగురింప చేసిందని చెప్పాలి. అత్యున్నత న్యాస్థానం కూడా శ్రీభాగ్, శ్రీకృష్ణ, శివరామకృష్ణన్ కమిటీల స్ఫూర్తినే చెప్పిన తరుణంలో, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల ప్రజల ఆకాంక్షలను, సుప్రీం కోర్టు తీర్పును పరిగణలోకి తీసుకుని సాధ్యమైనంత తొందరగా సాంకేతిక, న్యాయ సంబంధ సమస్యలు రాకుండా మరింత సమగ్రంగా అన్ని ప్రాంతాల ప్రయోజనాలు

మిగతా 3 లో..

నాడు క్షామం..
నేడు సంక్షేమం...

-భవిష్యత్తు తరాలకు ఆధారం జిల్లా, జలకళ, జాతీయ రహదారులు....
-ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

జాతీయ రహదారి శంకుస్థాపన చేస్తున్న ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి, డిసెంబర్ 04, ప్రభాతవార్త

గుక్కెడు నీటి కోసం తల్లడిల్లుతున్న జనం... పట్టెడన్నం కోసం వలసలు వెళ్ళిన నాటి తరుణం... ఆ దయనీయ ఘటనలను మరవలేని ఈ ప్రాంత ప్రజానికం అంటూ పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గుర్తు చేశారు. ముదిగుబ్బ నుండి పుట్టపర్తి వరకు 32 కిలోమీటర్ల మేర 342 జాతీయ రహదారికి ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిలు ఆదివారం శంకుస్థాపన చేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము వైజాగ్ నుండి వర్చువల్ విధానం ద్వారా జాతీయ రహదారుల భూమి పూజను ప్రారంభించడం జరిగింది. శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం జానకంపల్లి క్రాస్ వద్ద ఎంపి, ఎమ్మెల్యేలు పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గంకు ఒక విజన్ ఉన్న ఎమ్మెల్యే ఉండడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. అభివృద్ధి అంటే 10 కాలాలపాటు నిలిచిపోయే విషయమన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు కోసం జాతీయ రహదారులు పుట్టపర్తి నియోజకవర్గం మీదుగా నిర్మించడం కోసం, 193 చెరువులకు నీటితో నింపేందుకు కృషి చేయడం చరిత్రలో నిలిచిపోయే అంశాలన్నారు. నేడు శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పడిందంటే...342 జాతీయ రహదారి రూపుదిద్దు కుంటున్నదంటే... 193 చెరువులకు నీరు లభించే కార్యక్రమం జరుగుతోందంటే దానికి కేవలం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డినే కారణమన్నారు. ఇటువంటి ముందుచూపు ఉన్న ఎమ్మెల్యేను 2024లో తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత, ఆవశ్యకత ఈ నియోజకవర్గ ప్రజలకు ఉందన్నారు.

నాడు క్షామం...నేడు సంక్షేమం...

దయగల రాజుపాలిస్తే ప్రకృతి కూడా కరుణిస్తుందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. దివంగత మహానేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 2004లో ముఖ్యమంత్రి అయినప్పటి నుండి ఆరేళ్ళపాటు ఉమ్మడి రాష్ట్రంలో

మిగతా 4 లో..

సమస్యల వలయంలో
సెంట్రల్ హైస్కూల్

- గడులున్న ఆరుబయటే విద్యార్థులకు బోధన
- తాగడానికి నీరు లేక విద్యార్థుల అవస్థలు
- మంచి నీరు అడిగితే ఒక్కొ విద్యార్థి నెలకు రూ.10 రూపాయలు ఇవ్వాల్సిందే
- మూడు సంవత్సరాల నుంచి అందుబాటులో లేని సోషల్ ఉపాధ్యాయులు

4పెకెడి03 : జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల

పెనుకొండ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

వైఎస్ఆర్ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమ ప్రభుత్వంలో విద్యపై ఎనలేని అభివృద్ధి చేశామని నాయకులు, అధికారులు గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప ఆచరణలో ఎక్కడా కనిపించడం లేదు. నాడు నేడు పథకం ద్వారా విద్యార్థులకు కార్పోరేట్‌కు ధీటుగా విద్యను అందిస్తున్నాం అంటూ గొప్పలు చెప్పుకుంటున్నా.. ఆచరణలో అది కనిపించడం లేదు. అందుకు నిదర్శనం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో ఉన్న జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలే, పాఠశాలల్లో అన్ని అసౌకర్యాలే ఉన్నాయి. విద్యార్థులు తాగడానికి మంచినీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాత్రం పూరిఫైయర్ వాటర్ మాత్రమే తాగేందుకు ప్రతిరోజు విద్యార్థులతో మంచి నీరు తెప్పించుకుంటుంది. పాఠశాల నుంచి 2 కిలోమీటర్ల దూరం నుంచి సైకిల్‌పై ఇద్దరు విద్యార్థులు వెళ్జ తీసుకురావడం ఇందుకు నిదర్శనం. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయాలంటే గుక్కెడు నీరు తాడమే గగనమైపోతోంది. పాఠశాల ఆవరణంలో లక్షల వ్యయంతో బోరు బావి తవ్వించారు. అందులో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ విద్యార్థులు ప్లేట్లు, చేతులు కడుకో ్కవడానికి నీరు సౌకర్యం లేదు. ఉన్నత విద్యను బోధించాల్సిన ఉపాధ్యాయులు వరండాలలో చెట్లక ఇంద విద్యార్థులకు పాఠాలు చెబుతున్న దుస్థితి ఈ పాఠశాలలో నెలకొంది. పాఠశాలలో నాడు-నేడు పనలను చేపట్టారు. ఈ పనులకు సంబంధించి జగన్, సిమెంట్ వేయడానికి విద్యార్థుల తరగతి గదులను వినియోగించుకుంటున్నారు. దీంతో విద్యార్థులు చెట్ల కింద చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యార్థులు మ రుగుదొడ్లను ఉపయోగించుకోవడానికి కూడా వీలు లేకుండా తాళాలు వేశారు. మరుగుదొడ్డికి వెళ్లాలంటే పాఠశాల బయట ఉన్న తోటల్లోకి వెళ్లాలని పాములు ఇతర విషపు పురుగులతో భయం భయంగా ఉంటుందని విద్యార్థులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. ఉపాధ్యాయులు ఉపయోగించుకోవడానికి

మిగతా 3 లో..

నకిలీ ఇంటెలిజెన్సీ అధికారి అరెస్ట్

హిందూపురం టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

కలెక్టర్ కార్యాలయంలో ఇంటెలిజెన్సీ విభాగం అధికారినంటూ రేషన్ దుకాణాల డీలర్ల వద్ద వసూళ్లకు పాల్పడుతున్న శ్రీరాంనాయక్ అనే వ్యక్తిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు హిందూపురం రెండవ పట్టణ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. హిందూపురం పట్టణంలో ఇటీవల గత కొన్ని రోజులుగా రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి ఫోటోలు, వీడియోలు తన సెల్‌ఫోన్‌లో చిత్రీకరిస్తూ తాను ఇంటెలిజెన్సీ విభాగం అధికారినంటూ బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు డిమాండ్ చేసేవాడు. ఈ క్రమంలో ఆదివారం రేషన్ దుకాణాల డీలర్లు రెండవ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

గ్రంథాలయం ప్రారంభం

పరిగి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్, ఎస్ఐ

మండలంలోని సేవా మందిర్‌లో భగత్‌సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎపిఆర్ఎస్ ప్రిన్సిపాల్ మురళీధర్‌బాబు, ఎస్ఐ నరేంద్రలు హాజరై గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోటీపరీక్షలు, తదితర వాటికి సంబంధించి పూర్తి సమాచారం గ్రంథాలయాల ద్వారా తెలుసుకోవచ్చని వారు సూచించారు.

ఘనంగా కనకదాసు జయంతి

జయంతి వేడుకల్లో కురబసంఘం నాయకులు

హిందూపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

కనకదాసు జయంతి వేడుకలను ఆదివారం ముద్దిరెడ్డిపల్లిలో కురుబ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలకు పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, ఎంపి గోరంట్ల మాధవ్, టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి, బిజెపి నాయకులు చలపతి, కెటి శ్రీధర్, తదితరులు హాజరై కనకదాసుకు నివాళులు అర్పించారు.

రాష్ట్రంలో జెడిఎస్ పార్టీ అధికారంలోకి వస్తే యువతకు లక్ష ఉద్యోగాలు

- మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి

పావగడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్రంలో జెడిఎస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం పావగడ తాలూకాలో పంచరత్న యోజన రథయాత్ర దొమ్మితి మర్రికి ప్రవేశించి ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ప్రసంగించారు. జెడిఎస్ పార్టీ ప్రవేశ పెడుతున్న పంచరత్నాలు పేద కుటుంబాల కోసమేనని తెలిపారు. విద్యార్థులకు బస్సు పాసులు ఇచ్చి బస్సులు లేకుండా చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానిదని ఆరోపించారు. యుకెజి నుంచి 12వ తరగతి వరకు ఉచితంగా ఉత్తమ విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. పేద ప్రజలకు అనారోగ్యానికి ఎంత ఖర్చు అవుతుందో ప్రభుత్వం భరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంగవికలాంగులకు రూ.2500 పింఛన్‌ను పెంచుతామన్నారు. కోవిడ్ సమయంలోప్రజలకు ఆరోగ్య సదుపాయాలు కల్పించడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. 65సంవత్సరాలు పైబడిన వృద్ధులకు 5వేల రూపాయలు పింఛన్లు అందిస్తామన్నారు. వీధి వ్యాపారస్తులకు 10వేల రూపాయలు వడ్డీ లేకుండా అందిస్తామన్నారు. పేదరిక నిర్మూలన కోసం ఈ తాలూకాకు ప్రత్యేక ప్యాకేజీని అమలు చేస్తామన్నారు. పావగడలో 2023 ఎన్నికల్లో తిమ్మరాయప్పను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తదనంతరం వెంకటాపురం, పావగడ, నాగలమడక, పెద్దపల్లి, వైఎస్ హొసకోటె మరదాసనహల్లి, కెటి హళ్లి అరసికెరకు సాగింది. అరసికెరలో కుమారస్వామి బస చేశారు. తిమ్మారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆర్‌సి అంజినప్ప, తాలూకా అధ్యక్షుడు బలరామిరెడ్డి, రాజశేఖర్, యస్‌కె.రెడ్డి, రామకృష్ణారెడ్డి, గోవిందబాబు, తిరుమణి, సురేంద్ర, జిఏ వెంకటేష్, మను మహేష్, శాంతికుమార్, గంగాధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పంచరత్న రథయాత్రలో పాల్గొని మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి

రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చేవరకు ఉద్యమాలు చేపడతాం

-రజక సాధికారత సమితి కమిటీ రాష్ట్ర డైరెక్టర్ రామచంద్ర

నూతన కమిటీని ఎన్నుకున్న దృశ్యం

గోరంట్ల, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని బూదిలి గ్రామ పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంఘం ఆధ్వర్యంలో రజక సాధికారత సమితి కమిటీ రాష్ట్ర డైరెక్టర్ రామచంద్ర పంచాయతీలోని రజకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో రజకులకు కార్పోరేషన్ ద్వారా అందాల్సిన పనిముట్లు, సబ్సిడీలు పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. గ్రామ పంచాయతీలో వుండే రజకులను రజక సంఘం కమిటీల ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకుని ఎస్‌సి సాధనే లక్ష్యంగా రజక కుటుంబ సభ్యులు ఒక తాటిపైకి తీసుకొచ్చి ఎస్‌సి ప్రతిపాదనలు పంపేందుకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తామన్నారు. నూతన కమిటీ ఎన్నికలో భాగంగా గౌరవాధ్యక్షులుగా చిన్నఈశ్వరప్ప, అధ్యక్షులుగా రామప్ప, ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, ఉపాధ్యక్షురాలిగా ఈశ్వరమ్మ, కార్యదర్శి నరేష్, కోశాధికారిగా బాలాజీ, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల అధ్యక్షులు గణేష్, వెంకటనారాయణ, ఓబులేసు (ఆర్ఎంపి), శ్రీరాములు, సత్యమయ్య, డిష్ వెంకటేశులు, రంగనాథం, సిద్దప్ప, క్రిష్టప్ప, సన్నాయప్ప, శంకర, రవి, వెంకటేష్, శ్రీనివాసులు, బైరాపురం వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

అమరాపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

అమరాపురం జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి సోదరుడి వివాహం స్వారమ్మ దేవాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను జెడ్పిటిసి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానం చేశారు. అదే విధంగా రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ రాజేశ్వరీ శంకర్‌రెడ్డి, యువనాయుడు హలుకూరు కాంతరాజు, హలుకూరు సురేష్, కెంచెప్ప, డీలర్ శివకుమార్ తదితరులు వివాహ వేడుకలకు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

అమరాపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని అమరాపురం బసన్నపల్లి, హేమావతి తదితర గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ అభిమానుల బంధువులు అమరాపురం నందు మద్దనకుంట వీర లింగప్ప కూతురు వివాహ్వాం ,నాచేపల్లి రంగప్ప కుమార్తె వివాహ్వాం , బసనవపల్లి లో మాజీ డీలర్ భీమప్పల మనుమరాలు వివాహ్వానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా హేమావతిలోని హెంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపికి కృష్ణమూర్తి, రాష్ట్ర వాల్మీకి కార్యదర్శి అనిల్‌కుమార్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మండల కనీ ్వనర్ గణేష్, మండల కార్యదర్శి జయరాం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మంజునాథ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్ ఎంపిటిసి శ్వేతప్పనగేష్, రఘు, హనుమంతరాయ, మాజీ కనీ ్వనర్ శివరుద్రప్ప, ధనుంజయ్య, నవీన్ దాదాపీర్, మంజునాథ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటి నిర్మించిన అదనపు గదులను పర్యవేక్షించిన స్పెయిన్ దేశస్థులు

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న స్పెయిన్ దేశస్థులు

మడకశిర డిసెంబర్ 04 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డీటి చొరవతో సుమారు రూపాయలు 70 లక్షలతో ఐదు అదనపు గదులను నిర్మించి ఏప్రిల్ నెలలో ప్రారంభించిన విషయం పాఠకులకు విదితమే. అదనపు గదులను స్పెయిన్ దేశస్థులు ఆదివారం పర్యవేక్షించారు. అనంతరం వారు విద్యార్థుల లక్ష్యాలను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని మేము ఎంతైనా సహకరిస్తామని వారు అన్నారు. పేదల అవసరాలు తీర్చడానికి ఆర్డీటి ఎల్లప్పుడు ఎల్లవేళలా అందు బాటులో ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్ మాట్లాడుతూ దాతలు చాలామంది ఉన్నారు కాని అందరి కంటే గొప్పవాడు ఫాదర్‌ఫెర్రర్ అని, ఎక్కడో స్పయిన్ దేశంలో పుట్టి మన దేశంలో అందులోను మన ప్రాంతాన్ని ఎంచుకొని మన ప్రాంతాలను ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. ఆర్డీటి వారు ఎంతో చొరవ చూపి 5 అదనపు గదులను 70 లక్షలు వెచ్చించి నిర్మించి ఇచ్చారని వారికి పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటి ఏటిఎల్ నారాయణస్వామి, ఆర్డీటి జయరామ్, పాఠశాల కమిటీ ఛైర్మన్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు నరసింహమూర్తి, ఉమేష్, రమేష్, నాగరాజు, చిత్తప్ప,సుధాకర్,బాలకృష్ణ, మల్లేషపప,మూల్యప్ప, మురళీధర్‌రెడ్డి, మహేష్ కృష్ణ,సునందమ్మ,శార, చంద్రకాంతమ్మ, లత తదితరులు పాల్గొన్నారు.

చింతచెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి

ఉరివేసుకున్న దృశ్యం

అమరాపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలో కర్నాటక రాష్ట్రం లక్కనహాళ్లి గ్రామానికి చెందిన తిప్పేస్వామి (38) అను వ్యక్తి ఎర్రగుంట పల్లి గ్రామం వద్ద ఇందిరమ్మ కాలనీ నందు చింత చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ తెలిపారు. 12 సంవత్సరాల క్రితం వివాహ్వాం చేసుకుని భార్య, భర్తల మధ్య గొడవలు జరిగి ఎనిమిది సంవత్సరాలుగా భార్యను వదలి ఒంటరిగా ఉండి తాగుడుకు బానిసై భార్య కాపురానికి రాలేని మనస్థాపానికి గురై ఎర్రగుంట పల్లి చింత చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. తల్లి తిమ్మక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు వారు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పిడి మృతి

మృతి చెందిన పిడి

అగళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళికి చెందిన చంద్రశేఖర్ (30) అమరాపురం ఆదర్శ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. నిన్నటి రోజు రాత్రి 9 గంటల ప్రాంతంలో అగళి నుంచి అమరాపురానికి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ప్రమాద వశాత్తు పడి అక్కడికక్కడే మృతి చెందారు. రిటైర్డ్ హాస్టల్ వార్డెన్ రామాంజినప్ప కుమారుడు అగళికి చెందిన వాడు. అమరాపురం ఆదర్శ పాఠశాలలో పిడిగా పని చేస్తున్న వారు బదిలీపై అగళి ఆదర్శ పాఠశాలకు రావాలని ఆశలు పెట్టుకున్నారు కానీ ఆ ఆశలు అడి ఆశలు అయ్యాయి. రోడ్డు ప్రమాదంలో మృత్యువు కబలించడంతో అగళితోపాటు అమరాపురంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

మృతి చెందిన పిడి (ఫైల్‌ఫోటో)

కుమారస్వామి సమక్షంలో జెడిఎస్ లో చేరిక

పావగడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

పావగడ నియోజకవర్గంలోని నాగలమడక హోబిళిలో దాదాపు 30 మందికిపైగా నల్లాని సురేంద్ర నేతృత్వంలో మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు జెడిఎస్ పార్టీలో చేరారు. నడిపింటి వెంకటేష్, మాధవరాజు, సుబ్బన్న, శివప్ప, ఓబులపతి, నాగభూషణ, ఓబులేసు, మద్దిలేటి, అంజయ్య, కె.నారాయణ, పుత్యాలప్ప, మల్లికార్జున, నరేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీని వీడి జెడిఎస్ పార్టీలో చేరారు.

జెడిఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం.. !

- నీలకంఠాపురంగ్రామంలో వేదికగా అపూర్వ కలయిక

ఐదు పదుల వసంతాల అనంతరం అందరు గ్రూపుగా తీసుకొన్న ఫోటో

మడకశిర టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఐదు పదుల వసంతాల అనంతరం నీలకంఠాపురం గ్రామంలో పూర్వ విద్యార్థులు 1971-73వ వసంతాల మధ్య మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాల మొట్టమొదటి ఇంటరిమ్రడియెట్ బృందం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి వారి కళాశాల మిత్ర బృందం 80 మందితో ఆదివారం నీలకంఠాపురం దేవస్థానములలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో యాభై ఏళ్ల తరువాత పూర్వ విద్యార్థులు అందరూ కలిసి వారి చిన్న నాటి మధుర స్మృతులు, జ్ఞాపకాలు గుర్తు చేసుకుని రోజంతా ఆనందంగా విద్యార్థులు అప్పటి తీపిజ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. అలాగే రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. ఒకే కళాశాలలో చదువుతున్న నాతోటి పూర్వ విద్యార్థులకు సమ్మేళనంలో కలుసుకున్నందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికీ ఆత్మీయ అభినందనలు తెలుపుతున్నామన్నారు. పాఠశాలలో చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను ఎన్నటికీ మర్చిపోలేనివని అన్నారు. ప్రతి ఒక్కరూ జీవనోపాధి కోసం ఆయా ప్రాంతాల్లో జీవితాన్ని మర్చి పోలేనివని అన్నారు. ప్రతి ఒక్కరూ జీవనోపాధి కోసం ఆయాప్రాంతాల్లో జీవితాన్ని కొనసాగిస్తూ మనుషులు దూరమైన మమతలుకలిసే ఉంటాయని అన్నారు. భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారాన్ని అందించాలని సూచించారు. అందుకుగాను సానుకూలంగా అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు.

శరీర ధృఢత్వానికి యోగా ఎంతో ఉపయోగం

యోగాసనాలు వేయిస్తున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 04, ప్రభాతవార్త

విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృఢత్వానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని యోగా గురువు నారాయణ రెడ్డి తెలిపారు. గత 15 రోజులుగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో యోగాపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఆదివారం ముగింపు సందర్భంగా ఆయన మాటాల్డఉతూ, యోగావల్ల మానసిక ఒత్తిడిలు ఉండవన్నారు. విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ విద్యలో రాణించాలన్నారు. ఆయుష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్యానికి సంబంధించి పరీక్షలు నిర్వహించి హోమియో పతి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాధవి మాట్లాడుతూ, హోమియోపతి వైద్యం చాలా మంచిదని, పలు ఆరోగ్య రుగ్మతలు మందుల వల్ల నయం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మరో గురువు కృష్ణ, వైద్యులు నవీన్, రాజేంద్ర, తిరుపతి రావు, పరమేష్, సాంఘిక సంక్షేమ వసతి గృహం అధికారి మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మతో మన రాష్ట్రానికి పట్టిన పీడను పారద్రోలుదాం

చిలమత్తూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మాట్లాడుతున్న శ్రీనివాసరావు, డాక్టర్ సురేంద్రలు

ఇదేం ఖర్మతో మన రాష్ట్రానికి పట్టిన పీడను పారద్రోలుదామని నియోజకవర్గం సమన్వయ కర్త శ్రీనివాసరావు, డాక్టర్ సురేంద్రులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఎమ్మెల్యే బాలకృష్ణ పిలుపు మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఏపి ప్రభుత్వ వైఫల్యాలు, ధరల పెంపు, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ కార్య క్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజినప్ప, నియోజకవర్గం కో ఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి బేకరి గంగాధర్, తెలుగు మహిళా పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, కొడికొండ బాలాజీ, మాజీ సర్పంచు అశ్వత్థప్ప, మాజీ ఎంపిటిసి ప్రవీణ్, టేకులోడు రామాంజి, మాజీ సర్పంచు లక్ష్మీనరసింహ, రామచంద్రప్ప, నారాయణప్ప, వేమనారాయణ, ఓబులప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మైనార్టీ నాయకులు, తెలుగు మహిళా నాయకులు, వాణిజ్య విభాగం నాయకులు, ఎస్‌సి సెల్, ఎస్‌టి సెల్, బిసి సెల్, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల పోస్టర్లు విడుదల

చిలమత్తూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. భూమి పంచాలి, కూలి పెంచాలని అనే నినాదంతో ఈ నెల 8 నుండి 10వతేదీ వరకు ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు.

ఎన్‌బికె ఫ్యాన్స్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ

కుట్టుమిషన్లు అందచేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

హిందూపురం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసంలో నందమూరి అభిమానులు ఆధ్వర్యంలో ఆదివారం చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం మండలాలకు కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత పిఎ శ్రీనివాసులు, డాక్టర్ సురేంద్ర, ఆల్ ఇండియా ఎన్‌బికె ఫ్యాన్స్ కన్వీనర్ నంబూరి సతీష్, కిరికెర మాజీ సర్పంచు రాము, బండారు బాలాజీ, నారాయణస్వామి, చిలమత్తూరు ఎన్‌బికె ఫ్యాన్స్ మూర్తి పాల్గొన్నారు.

సెక్రోరియల్ పోస్టుల మార్గదర్శకతకు తిలోదకాలా?

-స్పష్టత ఇవ్వాంటున్న యుటిఎఫ్ నాయకులు

కొత్తచెరువు, డిసెంబర్ 04, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా సమగ్ర శిక్ష అభియాన్‌లోని సెక్రోరియల్ పోస్టుల నియామకం కొరకు నోటిఫికేషన్‌లో కొన్ని పోస్టులు చూపించకుండా భర్తీ చేయడం అపేక్షనీయమని యుటిఎఫ్ నాయకులు తెలిపారు. ఆదివారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ, నోటిఫికేషన్ ఇచ్చిన పోస్టుల నియామకంలో మార్గదర్శకాలు పాటించారా? లేదా? అని జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయన్నారు,. ఈ నేపథ్యంలో అర్హత ఉన్నవారు, అర్హత లేనివారి వివరాలను గోప్యంగా ఉంచి ఇంటర్వ్యూలకు పిలువడం వెనుక ఆంతర్యమేమిటన్నారు. 85 మార్కులకు కనీస ఉత్తీర్ణత మార్కులు ఎంత, కనీస ఉత్తీర్ణత లేనివారికి కూడా ఇంటర్వ్యూలకు పిలువడం రాజ్యాంగబద్ధమా? అంటూ ప్రశ్నించారు. కనీస ఉత్తీర్ణత లేనివారు ఉన్నప్పుడు మరొక నోటిఫికేషన్ ఇవ్వడం ఆనవాయితీ అని, నిబంధనలు పాటించకుండా భర్తీ చేయడాన్ని యుటిఎఫ్ సంఘం నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి సెక్రోరియల్ పోస్టులను పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

ధర్నాను విజయవంతం చేయండి

మండల కేంద్రమైన కొత్తచెరువులోని డిఇఒ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం చేపట్ట దలచిన ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. ముఖ్యంగ జిల్లా వ్యాప్తంగా పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు ప్లేస్‌మెంట్‌కేటాయించిన తరువాత మాత్రమే వర్క్ అడ్జస్ట్‌మెంట్‌జరగాలని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యలయం ఎదుట సోమవారం సాయంత్రం 5 గంటలకు ధర్నా నిర్వహిస్తున్నామని, ఆ ధర్నాను విజయవంతం చేయాలని యుటిఎఫ్ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్.జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర, గౌరవాధ్యక్షుడు కె.భూతన్న, సహ అధ్యక్షులు జి.హెచ్.బాబు, పిఎల్.సీతాలక్ష్మి, కోశాధికారి ఎం.సుధాకర్, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.వి.మారుతి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు ఇ.నారాయణ స్వామి, డి.శ్రీనివాసులు, సి.తాహిర్ వలి, సి.హరికృష్ణ, ఎస్.రజియా బేగం, ఆడిట్ కన్వీనర్ టి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాల్యవంతంలో బొడ్డురాయి ప్రతిష్టా వేడుకలు

బత్తలపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

బొడ్రాయి ప్రతిష్టలో పాల్గొన్న గ్రామపెద్దలు

మండలంలోని మాల్యవంతం గ్రామంలో ఆదివారం బొడ్రాయి ప్రతిష్ట వేడుకలు భక్తుల నడుమ ఘణంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా వేదపండితులు బొడ్రాయి ప్రతిష్ట వేడుకలు నిర్వహించారు. ఆదివారం ఉదయం 8గంటల నుండి ప్రారంభమైన వేడుకలలో తొలుత బొడ్రాయికి పూజలు నిర్వహించిన అనంతరం బలి పూర్ణాహుతి దర్శనంన గావించారు. ప్రతిష్ట అనంతరం భక్తులకు అన్నధానం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలలో గ్రామస్దులు పెద్దసంఖ్యలో హాజరై బొడ్రాయి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ వేడుకలలో గోనుగుంట్ల విజయకుమార్, నారాయణరెడ్డితో పాటు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే సంగతి

-రోడ్డుపైనే మొక్కజొన్న విత్తనాలు

-గమనించక జారిపడుతున్న ద్విచక్రవాహనదారులు

-ప్రాణనష్టం జరిగే అవకాశాలెక్కువ

చిలమత్తూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్న విత్తనాలు

ఒకరి లబ్ది కోసం అభం శుభం ఎరుగని వ్యక్తుల ప్రాణాలు గాలిలో తృణ ప్రాయంగా పోతున్నాయి. రైతులు సాగుచేసిన మొక్క జొన్న ధాన్యాన్ని ఆరబెట్టేందుకు తారు రోడ్డుపై ఆరబోస్తున్నారు. అయితే రాత్రి సమయాల్లో కుప్పలుగా వున్న ధాన్యాలను ద్విచక్రవాహనదారులు గమనించక జారిపడి గాయాలపాలై ప్రాణాలను సైతం కోల్పోతున్నారు. ఇక్కడ ఎవరు బాధ్యులు ఎవరెవరు బాధ్యత వహిస్తారన్నది ముఖ్యమైన అంశం కాదు. ఇంత జరుగుతున్నా ఏ మాత్రం అధికారులు చర్యలు తీసుకున్న పాపానపోలేదు. గతంలో దేమకేతేపల్లి సమీపంలో రోడ్డుపై వేసిన మొక్కజొన్న బస్తాల కుప్పలు కనబడకపోవడంతో ద్విచక్రవాహనంపై నుండి కిందపడి ప్రాణాలు కోల్పోయారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు చెప్పుకుంటూ పోతే ప్రమాదాల సంఖ్య ఎక్కువే. దీంతో రోడ్డుపై గింజలు ఆరబెట్టడం రోడ్డుపై వాహనాల రాకపోకలకు సైతం తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్య

03ATP04_03ATP04.qxd 05-12-2022 AM 12:04 Page 1

సీమ గర్జన సభ కాదు.. నయవంచన

- వైసీపీ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన సిపిఐ నాయకులు - ఈ నెల 9న కడపలో పాదయాత్ర - సీపీఐ జిల్లా నేతలు జగదీష్, జాఫర్

అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర రాజధాని ఏర్పాటు, కడపస్టీల్ ప్లాంట్ నిర్మాణం, హంద్రీనీవా నుంచి జిల్లాలకు సమాంతర కాలువ త్రవ్వడం తదితర హామీల విషయంలో ప్రజలను ఎప్పటికప్పుడు మభ్య పెడుతూ నిలువునా మోసం చేస్తున్న వైసీపీ పాలకులే అసలైన ద్రోహులని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ మండి పడ్డారు. ఈ నెల 5న కర్నూలులో జరిగే వైఎస్ఆర్ పార్టీ సీమ గర్జనకు హాజరు కానివారంతా సీమ ద్రోహులేనని ఏపి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వ్యాఖ్యానించడానికి సిపిఐ నాయకులు తీవ్రంగా ఖండిం చారు. ఈ మేరకు ఆదివార ఆపార్టీఇ జిల్లా కార్యదర్శి జాఫర్ సహాయ కార్య దర్శిలు నారాయణస్వామి, మల్లికార్జునతో కలసి జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడు తూ.. తన నియోజకవర్గానికి ఏ మాత్రం పట్టిం చుకోకుండా సీమ గర్జన సభకు రానివారంతా ద్రోహులని ఆర్థిక మంత్రి రాజేంద్రనాథ్‌రెడ్డి సంబోధిం చడం ప్రజా ద్రోహమని రాయలసీమకు అన్ని విధాలా ద్రోహం చేసింది వైఎస్ ఆర్‌సిపి అని ఘాటుగా ప్రశ్నించారు. ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రానికి హైకోర్టు అమా రవతిలోనే ఉంటుందని స్వయాన ప్రభుత్వ న్యాయవాది సుప్రీం కోర్టులో సాక్షిగా చెప్పడం సీమ ప్రజలకు ద్ర హం తలపెట్టడంకాదా అంటూ వైసీపీ ప్రభుత్వాన్ని నిలదీశారు. అనంతరం పార్టీ కార్యాలయం ఎదుట వైసీపీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, రామకృష్ణ, లింగమయ్య, రాజేష్ గౌడ్, నాయకులు సనప రామకృష్ణ, బండి వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా నేతలు జగదీష్, జాఫర్

జయహో బీసీ మహాసభను విజయవంతం చేయండి

- జిల్లా అధ్యక్షులు పైలా నరసింహాయ్య

బుక్కరాయసముద్రం, డిశంబర్ 4 ప్రభాతవార్త

జయహో బీసీ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు పైలా నరసింహాయ్య పిలుపునిచ్చారు.ఆదివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యలయం ఆవరణంలో ఆయన తోపాటు రాష్ట్ర ప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ మహాసభపోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సంద ర్భంగ వారు మాట్లడుతు ఈనెల 7వతేదిన విజయవాడలో జరుగుచున్న బీసీ మహాసభకు వైస్సార్సీపీ శ్రేణులు,బీసీ శ్రేణులు కదలివచ్చి జభను విజయవంతం చేయాలన్నారు.ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన మాట తప్పకుండా సామాజికంగా,రాజకీయంగా బీసీలకు పెద్దపీఠపేసిన ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని గుర్తుచేశారు. నియోజకవర్గంలోని బీసీలకు పెద్దపీఠవేసిన గనత వైఎస్ఆర్‌కాంగ్రేస్ పార్టినే.గ్రామ పంచాయితీ సర్పంచు నుండి ఎంపిటిసీలు,ఎంపిపిలు,మునిసిపాల్ చేర్మన్లు, మేయర్లు, నామినెటెడ్ పోస్టులు, ఎమ్మెల్యే, ఎంపి,మంత్రి పదవు లు, కార్పొరేషన్లుచేర్మన్లు తదితర వాటి స్థానాల్లో బీసీలకు అది ప్రాధాన్యత ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, ఎంపిపి సునీత, జడ్పిటీసీ నీలం భాస్కర్,సర్పంచు పార్వతి గువ్వల శ్రీకాంతురెడ్డి,, మనే రికొండమ్మ, చంద్రమో హన్, మండల కన్వీనర్ నరేష్, పూలనారాయణ స్వామి, పురుషోత్తం,పెద్దకొండయ్య,డీలర్ సత్తి,జంతులూరు రామ్మోహన్‌రెడ్డి, బయపరెడ్డి,ముసలన్న,రంగా,సత్యనారాయణ తోపాటు శింగనమల నియోజకవర్గం ఎంపిపిలు, జడ్పిటీసీలు,మండల కన్వీనర్లు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిసి మహాసభపోస్టర్‌ను విడుదలచేసిన నాయకులు

కదిరి పోలీస్ ఎలెవన్ జట్టు ఘన విజయం

89 పరుగులు భారీ విజయం సాధించిన కదిరి పోలీసు జట్టు

అనంతపురం స్పోర్ట్స్, డిసెంబర్ 4 ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంత క్రీడా మైదానంలో శ్రీ ఫాదర్ విన్సెంట్ ఫెరర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంటులో భాగంగా కదిరి పోలీసు ఎలెవన్ వర్సెస్ ఆత్మకూరు సచివాలయ జట్లు తపలడ్డాయి.తొలుత టాస్ గెలిచిన ఆత్మకూరు జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. కదిరి పోలీస్ ఎలెవన్ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 171 పరుగులు చేసి 4 వికెట్లు కోల్పోయింది. జట్టులో ఆదిశేఖర్ 36 బంతుల్లో 1 సిక్సర్, 7 ఫోర్లతో 56 పరుగులు, సుదర్శన్ 22 బంతుల్లో 2 ఫోర్లతో 25 పరుగులు. రెహ మాన్ 11 బంతుల్లో 23 పరుగులు, నాగరాజు 16 బంతుల్లో 2 ఫోర్లతో 24 పరుగులు చేశారు. ఆత్మకూరు సచివాలయం జట్టు బౌలర్లు సోము వెంకట్, ఆఖిల్ ఒక్కో వికెట్ తీసుకున్నారు. ఆత్మకూరు సచివాయ జట్టు 16 ఓవర్లలో 82 పరుగులు చేసి 9 వికెట్లు కోల్పోయింది. కదిరి పోలీసు ఎలెవన్ జట్టు 89 పరుగులు భారీ విజయం సాధించింది. ఆత్మకూరు సచివాయం జట్టు బ్యాట్స్‌మెన్ సాంబ 41 బంతులలో 1 ఫోరుతో 26 పరుగులు చేశారు. కదిరి పోలీస్ ఎలెవన్ జట్టు బౌలర్లు గోవర్ధన్ 3, నాయుడు 2, సుద ర్శన్, రాజాఏంద్ర, పెద్దారెడ్డి ఒక్కో వికెట్ తీసుకున్నారు.

టాస్ వేస్తున్న దృశ్యం

ధర్మవరం మునిసిపల్ జట్టుపై ఉరవకొండ సచివాలయం జట్టు విజయం

అనంతపురం స్పోర్ట్స్, డిసెంబర్ 4 ప్రభాతవర్తా)

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంత క్రీడా మైదానంలో శ్రీ ఫాదర్ విన్సెంట్ ఫెరర్ ఉద్యోగుస్తుల క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా ధర్మవరం మునిసిపాలిటి వర్సెర్ ఉరవకొండ జట్టు తలపడ్డాయి. టాస్ గెలిచి ధర్మవరం మునిసిపాలిటి జట్టు బ్యాంటింగ్ ఎంచుకుంది. ధర్మవరం ముని సిపాలిటి జట్టు నిర్ణీత 16 ఓటర్లలో 90 పరుగులు చేసి 9 వికెట్లు కోల్పోయింది. జట్టులో రాంమోహన్ 28 బంతుల్లో 2 ఫోర్లతో 23 పరుగులు, నాగభూషణ్ 14 బంతుల్లో 12 పరుగలు చేశారు. ఉరవకొండ సచివాలయం జట్టు బౌలర్లు అనిల్ 3, మధు 2, కిరణ్ 2, ఎల్లప్ప, చిన్న ఒకో్క వికెట్ తీసుకున్నారు. ఉరవకొండ సచివాలయం జట్టు 10.3 ఓవ ర్లలో 92 పరుగులు చేసి సునాయాసంగా విజయం సాధించింది. ఉరవకొండ సచివాలయం జట్టు బ్యాట్స్‌మెన్ రేవంత్ 20 బంతుల్లో 1 సిక్స్, 2 ఫోర్లతో 31 పరుగులు, మధు 11 బంతుల్లో 11 పరుగులు చేశారు. ధర్మవరం మునిసిపాలిటి జట్టు బౌలర్లు సుధీర్-4, శివ 1 ఒక్కో వికెట్ తీసుకున్నారు.

విజేతలుగా నిలిచిన ఉరవకొండ జట్టు

అత్యధిక పరుగులు సాధించిన రేవంత్

తెలుగు దేశం పార్టీలోకి 100 ముస్లింమైనార్టీ కుటుంబాల

అనంతపురం అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు కాలనీ గ్రామ తెలుగు దేశ పార్టీ కార్యాలయం గ్రామ కమిటీ అధ్యక్షులు యస్‌యం బాషా ఆధ్వర్యంలోప్రభాకర్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదే కాలనీకి చెందిన దాదాపు 100 ముస్లిం మైనార్టీ కుటుంబాలు తెలుగు దేశం పార్టీలో చేరారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా చంద్రబాబునాయుడు కాలనీలో మాజీ శాసనసభ్యులు ప్రభాకర్‌చౌదరి పాదయాత్ర ద్వారా ఇంటింటికీ తిరుగుతూ జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గపు పాలనలో పేద ప్రజలు పడుతున్నటువంటి కష్టాలు, బాధలు, ఎదుర్కొంటున్న దౌర్జాన్యాలు, ఆకృత్యాలను గురించి స్వయంగా ప్రజలతో మమేకమై తెలు సుకున్నారు. ఇందులో భాగంగా మీ కోసం మీ సమస్యలు తెలుసుకోవడం కోసం మీ కాలనీలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంను గ్రామ అధ్యక్షులు యస్ఎం బాషా ఆధ్వర్యంలో ఈ రోజు ప్రారంభించారు. ఇదే సందర్భంగా ప్రభాకర్ చౌదరి గతంలో చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై దాదాపుగా నూరు ముస్లిం మైనార్టీకి చెందిన కుటుంబాలు తెలుగు దేశం పార్టీలోకి ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంప్పన్న, రాష్ట్ర కార్యద ర్శి లు ఆదినారాయణ, దేవళ్ల మురళీ, జిల్లా మైనార్టీ అధ్య క్షుడు సాలార్ బాషా జిల్లా అధి కార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణ స్వా మి యాదవ్, జిల్లా ఉపాధ్య క్షులు డిష్ నాగరాజు, నగర మహిళా అధ్య క్షురాలు విజయ శ్రీరెడ్డి, రాష్ట్ర నాయకులు వెంక టేష్ గౌడ్, గుర్రం నాగభూషణ, గాండ్ల విశాలాక్షి కూచి హరి తేజశ్విని, చంటి సుధాకర్ యాదవ్, మాజీకార్పోరేటర్ కుంచెం వెంకటేష్, దళవాయి వెంకట నారా యణ, మారెప్ప, శిరిసాల రాంబాబు, కాకర్ల ఆదినారాయణ, టేలర్ శీన పూల బాషా, గోపాల్‌గౌడ్, గంగవరం బుజ్జి, వసుంధర, గౌసియా, సుజాతమ్మ, శంకరమ్మ, బెస్త శంకర్, బెస్త అశోక్, బెస్తపవన్, వరున్‌చౌదరి, ఎరిస్వామి, కుమార్‌చౌదరి, గంగవరం అంజి, సుధాకర్‌గౌడ్, వడ్డే మురళీ తేజా, రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ కుటుంబాలకు టిడిపిలోకి ఆహ్వానిస్తున్న టీడీపీ నేతలు

బుక్కరాయసముద్రం లో గంధం - ఉరుసు

బుక్కరాయసముద్రం డిశంబర్ 4 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వెలసిన శ్రీ హజరత్ సయ్యద్ ఆలీషా చిష్‌త్తివుల్ ఖాదిరి సాహెబ్ ఔలియా అల్లాహ్ సయ్యద్ బీబీ మరియాంబి సాహెబ్ ఔలియ అల్లాహ్ వారి గంధం-ఉరుసు బుక్కరాయ సముద్రం గ్రామంలో నిర్వహించబడునని దర్గా కమిటీ ప్రసిడెంటు నాగ భూషణ(బూసి) నేడు ఒక ప్రకటనలో తెలిపారు.గంధం ఉరుసు వివరాలు. 6వతేది మంగళవారం రాత్రి 6.30 నిమిషాలకు బుక్కరాయ సముద్రంలోని జామియా మసీదు నుండి గంధం పూల చాందినీ డెకరేషన్ పుఖ్రా జరబ్‌తో ఊరేగింపుగా బయలుదేరి దర్గా షరీఫ్‌చేరు కుంటుంది. అనంతరం హజరత్ సయ్యద్‌షా అహమ్మద్ బాద్‌షా ఖాద్రి శుత్తాది యమీనీ సాహెబ్ ఔలియా అల్లాహ్ వారి తనయుడు సయ్యద్‌షా హుసేన్ బాద్‌షా ఖాదిరి స్వామి ఆధ్వర్యంలో పాతేహా ఖాది ప్రత్యేక దువా జరుగు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు.

జీతాల చెల్లింపులో జాప్యం తగదు

- ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఉపాధ్యాయ జీతాల చెల్లింపులో జాప్యం తగదని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఇప్పటికే పిఆర్‌సి, డిఏల విషయంలో ఆర ఇథకంగా తీవ్రంగా నష్టపోయారని, కనీసం జీతాలు కూడా సమయానికి ఇవ్వకుంటే ఎలాఅని ప్రశ్నించారు. అన్నిశాఖల వారికి ఒటో తేదీనే వేతనాలు జమ చేసి ఉపాధ్యాయులకు మాత్రం ఇవ్వకపోవడం వెనుక ఆంతర్యమేమిటటో చెప్పాలన్నారు. నెలంతా పనిచేసి వేతనాల కోసం ఎదురు చూపులు చూడాల్సిన దీనస్థితి ఉపాధ్యాయులకు ఏర్పడిందని ఆవేదన చెందారు. సమయానికి వేతనాలు అందకపోవడం వలన బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికి ఈఎంఐ చెల్లింపుల్లో ఆలస్యం వల్ల వడ్డీ పెరుగడంతోపాటు వారి ఖాతాలకు సిబిల్ విలువ కూడా తగ్గే ప్రమాదం ఉందన్నారు. ఇది భవిష్యత్తులో వారు తీసుకునే రుణాలపై ప్రభావం చూపుతుందన్నారు. సమాజంలో ఉన్నత స్థానం ఉన్న ఉపాధ్యాయులను వేతనాల విషయంలో సహృదయంతో అర్థం చేసుకుని బాధ్యతగా వారికి ప్రతినెలా ఒకటో తేదిన వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్యకర్తను పరామర్శించిన బాలాజీ

ఆత్మకూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఆత్మకూరుకు చెందిన తెదేపా కార్యకర్త కురుబ శివయ్య గత కొద్ది రోజుల క్రిందట జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ విషయం తెలు సుకున్న తెదేపా మండల ఇన్‌ఛార్జ్ భాలాజీ బాధిత ఇంటికి వెళ్ళి పరామర్శించారు.బాధితుని యోగక్షేమాలు అడిగి తెలుకుని,మీ కుటుంబాయికి అండగా పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీనివా సులు,వేణుగోపాల్,కందుల ఓబుళపతి,అక్కులప్ప,అద్దెప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన మండల ఇన్‌ఛార్జ్ బాలాజీ

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

ఆత్మకూరు డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంపనూరులో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారికి పాలాభిషేకం, పంచామృతాభిషేకం, ఆకుపూజ, అర్చన మహానైవేద్యం, మహామంగళహారతి నిర్వహించారు.స్వామికి నిర్వహించిన అభిషేకంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ చంద్రశేఖర్‌రెడ్డి,అలయ ఈఓ అక్కిరెడ్డి పాల్గొన్నారు.



స్వామి వారిని పూలతో అలంకరించిన దృశ్యం

అడ్డగోలుగా సమగ్రశిక్ష పోస్టుల భర్తీకి ప్రయత్నం?

అనంతలో నాన్ లోకల్ దరఖాస్తులు తిరస్కరణ - శ్రీ సత్యసాయి జిల్లాలో నాన్ లోకల్ దరఖాస్తులకే ప్రాధాన్యత - ఇంటార్వ్యూలకు రావాల్సిన అభ్యర్థుల జాబితాను విడుదల చేయని వైనం - తెలిసినా చోద్యం చూస్తున రాష్ట్ర విద్యాశాఖ-సమగ్రశిక్ష ఉన్నతాధికారులు - ఇన్‌ఛార్జ్ డీఈవోపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పలు ఉపాధ్యాయ సంఘాలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా భర్తీ చేయాల్సిన సమగ్రశిక్ష సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ పోస్టులను ఓ ఇన్‌చార్జ్ డీఈవో అడ్డగోలుగా భర్తీ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు పలు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. పాత జిల్లాలో నాన్ లోకల్ దరఖాస్తులను తిరస్కరించారు. కానీ కొత్త జిల్లాలో మాత్రం నాన్ లోకల్ దరఖాస్తులకే అధిక ప్రాధాన్యత ఇస్తూ...కనీసం ఇంటార్వ్యూలకు రావాల్సిన అభ్యర్థుల పేర్లు, మార్కుల వివరాలను అధికారిక వెబ్‌సైట్, కార్యాల యం నోటీసు బోర్డులో ఏర్పాటు చేయకపోవడంగమనార్హం. ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్రశిక్షలోని పోస్టులలో సగం పోస్టులను దాదాపు నెలన్నర క్రితం రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సత్యసాయి జిల్లా (కొత్త జిల్లా)కు కేటాయించింది. అనంతపురం జిల్లా (పాతజిల్లా)లో అసిస్టెంట్ ఏఎంవో, అసిస్టెంట్ సిఎంవో, అసిస్టెంట్ అలెస్కో, ఏపివో పోస్టులు ఖాళీగా వున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో సెక్టోరియల్స్ (ప్లానింగ్, ఐఈడీ, అలెస్కో), అసిస్టెంట్ సెక్టోరియల్స్ (అసిస్టెంట్ జీసీడీవో, ఉర్దూ అసిస్టెంట్ ఏఎంవో, జనరల్ అసిస్టెంట్ ఏఎంవో అసిస్టెంట్ ఐఈడీ, రెండు ఏఎస్‌వో, ఒక ఏపివో) మ్మొత్తం పది పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ 14 ఖాళీలను ఉమ్మడి అనంతపురం జిల్లా నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని అప్పటి డిపిసి, ప్రస్తుత ఏపిసి నోటిఫికేషన్ ఇచ్చారు. కానీ కొత్త జిల్లా ఇన్‌చార్జ్ డీఈవో ఇక్కడ తానే ఏపిసి అని ఉమ్మడి జిల్లా నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులపై ఒత్తిడి చేసి మరీ రద్దు చేయించినట్లు విద్యాశాఖలో చర్చ జరుగుతోంది. ఆ తర్వాత పాత జిల్లాలో నాలుగు పోస్టులకు, కొత్త జిల్లాలో ప్లానింగ్ కోఆర్డినేటర్ పోస్టు మినహా మిగిలిన 9 పోస్టులకు వేర్వేరుగా నోటిఫికేషన్లను విడుదల చేశారు.

ఉమ్మడి సమగ్రశిక్షలో ఇది వరకు ప్లానింగ్ కోఆర్డినేటర్‌గా దాదాపు నాలుగేళ్లు పని చేసి ఒకటున్నర నెల క్రితమే రిలీవ్ అయి...ఒక నెల రోజులు కూడా పాఠశాలలో పని చేయకుండా జిల్లా కలెక్టర్‌ను సైతం పక్కదారి పట్టించి కలెక్టరేట్‌కి డిప్యూటేషన్ వేయించుకోవడం జరిగిందని పలు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. తిరిగి ఆ హెచ్ ఎంనే నోటిఫికేషన్‌లో చూపించని ప్లానింగ్ కోఆర్డినేటర్‌గా తీసుకోవడానికి ఆ ఇన్‌చార్జ్ డీఈవో ఉన్నతాధికారులకు ర్యాటిఫికేషన్ రాసినట్లు విద్యాశాఖ ద్వారా అందిన సమాచారం. పాత జిల్లాలోని నాలుగు ఖాళీ పోస్టులకు 72, కొత్త జిల్లాలో 9 ఖాళీ పోస్టులకు 80 దరఖాస్తులు వచ్చాయి. ఏ జిల్లాలో పనిచేస్తున్న హెచ్ఎం, ఎంఈవో, టీచర్లు ఆ జిల్లాలోని ఖాళీ పోస్టులకు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ కమీషనర్-ఎస్పీడీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ తర్వాత పాత జిల్లాలో పనిచేస్తున్న హెచ్ఎం,. ఎంఈవో, టీచర్లు కొత్త జిల్లాలోని ఖాళీ పోస్టులకు దరఖాస్తులు చేసుకొ వచ్చని, పాత జిల్లాలోని పోస్టులకు కొత్త జిల్లాలో పనిచేస్తున్న హెచ్ఎం, ఎంఈవో, టీచర్లు దరఖాస్తులు చేసుకోకూడదని రాష్ట్ర విద్యాశాఖ-సమగ్రశిక్ష ఉన్నతాధికారులు ఇటీవల జరిగిన వీసీలో జిల్లా అధికారులకు మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారు. దీంతో పాత జిల్లాలోని పోస్టులకు వచ్చిన దరఖాస్తు లలో 50 సంవత్సరాలు పైబడి, ఇది వరకు ఐదేళ్లు పని చేసి, నాన్ లోకల్ కారణాలతో 40 దరఖాస్తులను తిరస్కరించి ఈనెల 6న జరిగే ఇంటా ర్వ్యూలకు 32 మందిని ఎంపిక చేశారు. ఇంటార్వ్యూలకు ఎంపికైన వారి వివరాలు, మార్కులు పివోఎస్ఎస్ఏ అనంతపురము అనే వెబ్‌సైట్‌లోనూ, అనంతపురం జిల్లా సమగ్రశిక్ష కార్యాలయం నోటీసు బోర్డులో కూడా పొందుపర్చడం జరిగింది. కానీ కొత్త జిల్లాలో మాత్రం 80 దరఖాస్తులలో ఎన్ని దరఖా స్తులను ఏ ఏ కారణాలతో తిరస్కరించారన్న విషయం తెలియ కుండా గోప్యంగా ఉంచడం జరిగింది. ఈనెల 5న శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో జరిగే ఇంటార్వ్యూలకు ఎంత మందికి ఎంపిక చేశారో అభ్యర్థుల వివరాలను కూడా సంబంధిత వెబ్‌సైట్, కార్యాలయం నోటీసు బోర్డులో పెట్టకపోవడం గమనార్హం. కేవలం అభ్యర్థులకు ఫోన్లు చేసి ఇంటార్వ్యూలకు రావాలని చెప్పడం జరిగింది. కనీసం ఇంటార్వ్యూలకు వచ్చే అభ్యర్థులు తమకైనా ఇంటార్వ్యూలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాని ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను అడిగినప్పటికీ ఆ జాబితాని ఇవ్వకపోవడం గమనార్హం. అంతే కాకుండా పాత జిల్లాలో కళ్యాణదుర్గం ఎంఈవోగా పనిచేస్తున్న ఓ మహిళా అధికారి కొత్త జిల్లాలో ఖాళీగా ఉన్న సెక్టోరియల్ పోస్టులకు దరఖాస్తు చేసుకుంది. ఈమెతో పాటు మరొ ఇద్దరు కూడా దరఖాస్తు చేసుకున్నారు. ఈ ముగ్గురు నాన్ లోకలే. కానీ ఆ ఇన్‌చార్జ్ డీఈవో స్థానికులను కాదని నాన్ లోకల్ దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు విద్యాశాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది. అంతే కాకుండా నోటిఫికేషన్‌లో ఉన్న ఐఈడీ, అసిస్టెంట్ ఐఈడీ పోస్టులను కూడా భర్తీ చేయకుండా పక్కన పెడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఒక పోస్టుకి ఇద్దరు చొప్పున ఇంటా ర్వ్యులకు ఆహ్వానించడంపై పలు ఉపాధ్యాయ సంఘాలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దీనిని బట్టి చూస్తుంటే కొత్త జిల్లా ఇన్‌చార్జ్ డీఈవో సమగ్ర శిక్షలోని ఖాళీ పోస్టులను ఎంత అడ్డగోలుగా భర్తీ చేసుకోవాలని ప్రయత్నం చేస్తుందో స్పష్టంగా అర్థం అవుతోంది. కనీసం ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారంగానే ఖాళీ పోస్టులు భర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పలు ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే. ఈ విషయంపై వివరణ అడిగేందుకు విద్యాశాఖ కడప ఆర్జేడీ యం.వెంకట క్రిష్ణారెడ్డిని వివరణ అడిగేందుకు వార్త విలేఖరి ఫోన్ చేయగా....శ్రీ సత్యసాయి జిల్లా సమగ్ర శిక్షలోని ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియ నిబంధనల ప్రకారంగా జరగడం లేదని తన దృష్టికి వచ్చింది. ఆ ప్రక్రియపై ఆరా తీస్తున్నామని వివరణ ఇచ్చారు.

అనంతపురం జిల్లా, శ్రీ సత్యసాయి జిల్లా సమగ్రశిక్ష కార్యాలయాలు

IO, II జూ.వింటర్ ఆక్వాటిక్ అంతర్ జిల్లా ఛాంపియన్ షిప్ పోటీలు

ఎంపికైన క్రీడాకారులు

అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

ఈ నెల 10, 11వ తేదీల్లో ఏలూరులో 7వ సబ్ జూనియర్, జూనియర్ విటర్ ఆక్వాటిక్ అం తర్ జిల్లా చాంపియన్ షిప్ పోటీ లకు అనంతపురంజిల్లా నుంచి ఈ క్రింది స్విమ్మింగ్‌క్రీడాకారులను జిల్లా స్విమ్మింగ్ అసోషియేష న్‌ఎంపిక చేయడం జరిగింది. గ్రూప్-1 బాలి కలు సమీక్ష ముత్యాల, దన్యశ్రీ, గ్రూప్-2 బాలురు ఎంఎస్ ఎస్ జస్వీన్ నా యుడు, బి.పుర నందీశ్వరరాజులు, వై.మోహిత్ నాగసాయి, గ్రూప్-3 బాలురు వి.వెంకటస్వాయి శ్రీకర్, బి.అబి .షేక్ ఎంపికైన క్రీడాకా రులను జిల్లా స్విమ్మింగ్ అసోషియేషన్ అధ్యక్షులు కామని రవి శేఖర్ రెడ్డి, ఉప అధ్యక్షులు రవీంద్ర, కార్యదర్శి రాజశేఖర్, గరీష్ స్విమ్మింగ్ అకాడమీ అధినేత వెంకట రెడ్డిలు అభినందిచంఆరు. రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లాకు పతకాలను తేవాలని క్రీడాకారులను కోరారు.

జిల్లాలో జూదాలు, గుట్కా అక్రమాలపై పోలీసుల చర్యలు

అనంతపురం క్రైం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

.పేద సామాన్య ప్రజల జీవితాలను నాశనం చేసే పేకాట, తదితర జూదాలు, గుట్కా కట్టడి కోసం జిల్లా పోలీసులు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ డా.పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు పోలీసు యంత్రాంగం పేకాట, గుట్కా నియంత్రణలపై ప్రత్యేకనిఘా వేశారు. ఆయా పోలీసులతో పాటు జిల్లా కేంద్రం నుంచి ప్రత్యేక బృందాలను పంపి దాడులు చేయించారు. జిల్లా వ్యాప్తంగా గతనెలలో 32 గేమింగ్ కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 170 మందిని అరెస్టు చేశారు. జూదరులనుంచి రూ. 7,17,190ల నగదు, 38 వాహనాలు, 20 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గుట్కా అక్రమ విక్రయాలు, రవాణాలపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. గుట్కాకు సంబంధించి 9 కేసులు నమదు చేశారు. 9 మందిని అరెస్టు చేసి 15,773 గుట్కా పాకెట్లు సీజ్ చేశారు.

జీసీడీవోకు షోకాజ్ నోటీసు జారీ

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్రశిక్ష పరిధిలోని కేజీబీవీలను నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన జీసీడీవో పర్యవేక్షణను గాలికి వదిలేయడంతో పలు ఘటనలు చోటు చే

అధికార వికేంద్రీకరణతో రాష్ట్రం అభివృద్ధి

- వెనకబడిన ప్రాంతాల పట్ల ప్రతిపక్షాల వైఖరి చెప్పాలి - వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై టిడిపి తేలుకుట్టిన దొంగల వ్యవహరిస్తోంది - కర్నూలులో జరిగే రాయలసీమ గర్జనను విజయవంతం చేయండి - మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, వాల్మీకి కార్పోరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ మధుసూధన్

బెలుగుప్ప, డిసెంబర్ 4 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో దుద్దేకుంట గ్రామంలో ఆదివారం రోజు వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు కూతురుకు పెళ్లిలో పత్రికా విలేకరులతో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, వాల్మీకి కార్పోరేషణ్ రాష్ట్ర చైర్‌ఎ ర్సన్ మధుసూధన్ మాట్లాడుతూ.. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు పాలకుల బిక్ష కాదని, రాయలసీమ ప్రజల హక్కు అని వికేంద్రీకరణకు మద్దతుగా రాయలసీమలో హైకోర్టు కోసం జాయిర్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కర్నూలు పట్టణంలో జరగనున్న రాయలసీమ పట్టణంలో జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్‌సిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. అధి కార వికేంద్రీకరణతో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రతిపక్షాలు తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీ విషయంలో తేలుకుట్టిన దొంగలా వ్యవహిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా అమరావతి అభివృద్ధి ఒక్కటేనా, లేక మూడు ప్రాంతాలు సమానమైన వికేంద్రీకరణ అనే విషయంపై తమ వైఖరిని చెప్పాలని, రాయలసీమ గర్జనకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. ఎందుకంటే సీఎం జగన్‌మో హన్‌రెడ్డి సీఎం అయిన వెంటనే మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందాలని అసెంబ్లీలో బిల్లులు పెట్టాలని చెప్పారు. కానీ ప్రతిపక్షాలు 29 గ్రామాలకు అమరావతి ఒక్కటే అభివృద్ధి అంటున్నారు. ఇది తప్పని రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందాలని, డిమాండ్‌ను గట్టిగా వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెస్త కార్పోరే షన్ డైరెక్టర్ కెవి.రమణ, ఎంపిపి పెద్దన్న, కూడేరు ఎంపిపి నా రాయణరెడ్డి, ఉరవకొండ ఎం పిపి చంద్రమ్మ, విడపన కల్లు ఎంపిపి కరణం పు ష్పావతి, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగ, ఉరవకొండ జడ్పిటిసి పార్వ తమ్మ, ఉరవకొండ మార్కెట్‌యార్డు చైర్మన్ సుశీలమ్మ, నిర్మలమ్మ, రామచం ద్రారెడ్డి, అశోక్‌కుమార్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, మధుసూధన్

ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిన జగన్ ప్రభుత్వం - పిజెఆర్ ట్రస్ట్ చైర్మన్ జీవానందరెడ్డి

గుత్తి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

పాదయాత్రలో అలివికాని హామీలు గుప్పించి జగన్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టాక ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేశారని ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేశారని పిజెఆర్ ట్రస్ట్ చైర్మన్, గుంతకల్లు టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి ఆరోపించారు. గుత్తి మండలంలోని బేతాపల్లి గ్రామంలో ఆది వారం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భ ంగా కర్నూల్‌కు చెందిన అమీలియా ఆసుపత్రి వైద్యులు దాదాపు 400 మం దికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిజెఆర్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ప్రభుత్వాసు ప త్రులు నిర్వీర్యమయ్యా యన్నారు. వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని ప్రకటించినప్పటికి అమలు కావడంలేదన్నారు. నిబంధనల పేరుతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ఆసుపత్రులు నిరాకరించడం వల్ల పేద ప్రజలు లక్షలాది రూపాయలు అప్పులు చేసుకుంటూ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్ప టి వరకు 5 వైద్యశిబిరాలు నిర్వహించామని భవిష్యత్తులో పేద, ధనిక వర్గా లకు అతీతంగా వైద్యశిబిరాలు కొనసాగించి వైద్యసేవలు అందిస్తా మన్నారు. అవసరమైన వారికి సొంత ఖర్చుతో శస్త్రచికిత్సలు చేయిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన కానవచ్చింది. ఈ కార్య క్రమంలో ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యాలు

ఆప్కో రాష్ట్ర డైరెక్టర్ కొత్త శ్రీనివాసులును పరామర్శించిన ఎంపీ తలారి రంగయ్య

- ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచన

ఉరవకొండ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆప్కో రాష్ట్ర డైరెక్టర్ కొత్త శ్రీనివాసులును అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య ఆదివారం పరామర్శించారు. కొత్త శ్రీనివాసులు కర్నాటక రాష్ట్రం బెంగళూరులో 3 నెలలపాటు చికిత్స చేయించుకొని తిరిగి స్వగ్రామం ఉరవకొండకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఎంపీ సాయంత్రం శివరామిరెడ్డి కాలనీలోగల కొత్త శ్రీనివాసులు ఇంటివెళ్లి ఆయన్ను పరామర్శించి ఆరోగ్యపరమైన విషయాలపై చర్చించారు. వైద్యుల సలహాలను పాటిస్తూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని ఎంపీ ఆయనకు సూచించారు. ఆయన వెంట కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొడిగి గోవిందు, విడపనకల్లు వ్యవసాయ పరపతి సంఘం మాజీ అధ్యక్షులు తిరుపాలొట్టి, మాజీ జెడ్పీటీసీ ఎస్. తిప్పయ్య, మాజీ ఎంపీపీ సి.నాగేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ యం.సి.కరిబసప్ప, బీసీ నాయకులు ముండాసు ఓబులేసు, చేనేత నాయకులు లక్కా ఎర్రిస్వామి, ఉట్టి ధనుంజయ, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త శ్రీనివాసులును పరామర్శిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

ఎమ్మెల్యే మాలగుండ్లను మండల పూజకు ఆహ్వానించిన అయ్యప్పలు

గోరంట్ల, డిసెంబర్ 4 ప్రభాతవార్త

పట్టణంలోని తామర ఒడ్డున వెలసిన శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న అయ్య ప్పస్వామి మండల పూజకు హాజరు కావాలని అయ్యప్ప భక్తమండలి తరుపున ఆదివారం ఎమ్మెల్యే మాలగుండ్ల శ ంకర నారాయణను ఆయన నివాసానికి వెళ్లి గురుస్వాములు ఆ హ్వానించారు. ఈ కార్య క్రమంలో గురుస్వాములు తిప్పన్న, వెంకటరెడ్డి, వంట నాగరాజు, రాజశేఖర్‌రెడ్డి, రామాంజి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను మండల పూజకు ఆహ్వానిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే కేతిరెడ్డిని సన్మానించిన తొగటవీరక్షత్రియ సంఘం అధ్యక్షులు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

తాడిపత్రి మండల తొగట వీరక్షత్రియ సంఘం నూతన అధ్ యక్షులుగా ఎంపికైన పూజారి నాగేంద్ర ఆదివారం పట్టణంలో ని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేను శాలువా, పూలమా లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు తొగటవీరక్షత్రియ సంఘం వారు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్దారెడ్డిని సన్మానించిన దృశ్యం

పుట్టపర్తి రాజకీయం గరం గరం

(మొదటి పేజీ తరువాయి) **టికెట్టు రేసులో కడపల శ్రీకాంత్ రెడ్డి :**

విద్యవంతుడు, నల్లమాడ మాజీ శాసనసభ్యుడు కడపల మోహన్‌రెడ్డి సోదరుడు కడపల శ్రీకాంత్‌రెడ్డి కూడా పుట్టపర్తి టికెట్టు ఇస్తే పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలియవచ్చింది. పార్టీకి గతంలో చేసిన సేవలకు గుర్తింపుగా పార్టీ అధిష్టాన వర్గం పిలిచి టికెట్టు ఇస్తే పుట్టపర్తి నుంచి వచ్చే ఎన్నికల్లో బరిలో దిగేందుకు శ్రీకాంత్‌రెడ్డి మొగ్గు చూపుతున్నట్లు తెలియవచ్చింది. కొత్తగా ఏర్పడిన సత్యసాయి జిల్లాకు అభివృద్ధి బాటలు వేయాలంటే కడపల శ్రీకాంత్‌రెడ్డి లాంటి విద్యా వంతులు పార్టీకి అవసరం అని కడపల శ్రీకాంత్‌రెడ్డి సేవలను వినియోగించుకుంటే వైసీపీకి మంచి ఫలితాలు ఉంటాయని శ్రీకాంత్‌రెడ్డి మద్దతు దారులు చెబుతున్నారు. దివంగత మన రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డికి శ్రీకాంత్‌రెడ్డి మేనల్లుడు అవుతారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు పలు కేంద్ర సర్వీసుల్లో ముఖ్య హోదాల్లోనే కడపల శ్రీకాంత్‌రెడ్డి పనిచేశారు. దివంగతప్రధానులు పివి నరసింహారావు, రాహుల్ గాంధీలకు సలహాదారులుగా కూడా పనిచేశారు. కేంద్ర సివిల్ సర్వీసుల్లో కీలకంగా వ్యవహరించినప్పటికీ జిల్లా రాజకీ యాల్లో కూడా రాణించాలని చూశారు. గతంలో టీడీపీలోనూ, ప్రజా రాజ్యం లోనూ పనిచేశారు. టీడీపీలో పనిచేసినప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తగిన గుర్తింపు ఇవ్వలేదని ప్రజారాజ్యానికి వచ్చారు. చిరంజీవి నేతృత్వంలోని ప్రజారాజ్యం పార్టీలో హిందూపురం లోక్ సభ స్థానానికి పోటీ చేసి అప్పట్లో 2లక్షల పై చిలుకు ఓట్లను తెచ్చుకున్నారు. 2019 ఎన్నికలప్పుడు వైసీపీ గెలుపుకోసం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారు. ఇంటలెక్చల్ (మేధావుల ఫరం) పేరుతో రాష్ట్రంలో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ వచ్చాడు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఢిల్లీలో క్యాబినెట్ హోదా పదవి ఇస్తారని అప్పట్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు కూడా శ్రీకాంత్‌రెడ్డి సన్నిహితులు చెబుతుంటారు. ఏది ఏమైనా ప్రస్తుతం వచ్చే ఎన్నికల్లో టికెట్టు ఇస్తే పుట్టపర్తి నుంచి పోటీ చేయాలని కడపలశ్రీకాంత్‌రెడ్డి ఆశిస్తున్నట్లు తెలియవచ్చింది. అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే పాముదుర్తిరవీంద్రారెడ్డి కుమారుడు ఇంద్రజి త్‌రెడ్డి కూడా వచ్చే ఎన్నికల్లో అవకాశం ఇస్తే వైసీపీ తరుపున పోటీ చేస్తానని చెబుతున్నాడు. అయితే ఇంద్రజిత్‌రెడ్డికి బుక్కపట్నం మండలంలో తప్పా మిగతాప్రాంతాల్లో పట్టు లేదని వైసీపీ కార్యకర్తలు చెబుతున్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంటకు, ఇంద్రజిత్‌రెడ్డికి వర్గ విబేదాలు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో తన గెలుపుకోసం పనిచేయలేదన్న కోపంతో ఇంద్రజిత్‌రెడ్డిని పార్టీ కార్యక్రమాలకు దూరంగా పెట్టినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా టికెట్ల వేటలో పలువురు అభ్యర్థులు ఆశిస్తుండటంతో పుట్టపర్తి రాజకీయం రసవత్తరంగా మారింది.

నాడు క్షామం...నేడు సంక్షేమం....

(మొదటి పేజీ తరువాయి) జలకళ సంతరించుకుందని, నిత్యం కరువుతో అల్లాడే రాయలసీమ ప్రాంతానికి హంద్రీనివా ద్వారా కృష్ణాజలాలను అందించిన అపరభగీరథుడు వైఎస్ఆర్ అన్నారు. తదనానంతరం 2014లో బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు పాలన కాలమంతా కరువు కాటకాలు, క్షామమే అన్నారు. 2019లో నవరత్నాల హామీలతో అధికారం చేపట్టి ఇచ్చిన హామీలను 100% అమలు చేస్తున్న నాయకుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు. వరుణ దేవుడు ఆ తండ్రి, తనయులకు బాసటగా నిలిచిరాష్ట్రం మొత్తం జలకళతో కళకళ్లాడుతోందన్నారు. భగవాన్ సత్యసాయి బాబా అవతరించిన పుట్టపర్తిని శ్రీసత్యసాయి జిల్లాగా ఏర్పాటు చేసుకోవడం ఈ ప్రాంత ప్రజలకు వరమన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులకు శాశ్వితంగా కృష్ణాజలాలతో నింపే ప్రక్రియకు రూ.860 కోట్లు నిధుల మంజూరుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆమోదం తెలపడం అద్భుతమన్నారు. కేంద్రమంత్రి గడ్కరీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిల సహాయ సహకారాలతో పుట్టపర్తి నియోజకవర్గం మీదుగా ఎక్స్‌ప్రెస్ హైవే గ్రీన్ ఫీల్డ్ హైవే, నేషనల్ హైవేల కనెక్టివిటీ రోడ్లను మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. సుమారు 1800 కోట్లతో ఈ నేషనల్ హైవే రోడ్లను రెండేళ్ళలోపు నిర్మించడంజరుగుతుందన్నారు. 2023 సెప్టెంబర్ నెలలో పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులకు నీటిని నింపే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా త్వరలో భూమిపూజచేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తు తరాలకు జరుగుతున్న అభివృద్ధినిచూసి తిరిగి ఆదరించమని కోరారు.

జాతీయ రహదారి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

అభివృద్ధికి ఆమడదూరంలో ఉంటూ కుంభకర్ణ నిద్రచేసే ప్రతిపక్ష నాయకులను నమ్మ వద్దని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌లు రూప, నాగలక్ష్మి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, కన్వీనర్ సుధాకర్ రెడ్డి, ఎన్‌హెచ్ హైవే డివిజనల్ అధికారి మధుసూధన్ రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మా వెంట వస్తే.. అభివృద్ధి ఏమిటో చూపిస్తాం

- అర్బన్‌కు ధీటుగా రూరల్ పంచాయితీలు అభివృద్ధి చేస్తున్నాం - టీడీపీ అసత్యప్రచారాలను ప్రజలు ఎవరూ నమ్మరు - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో మూడున్నరేళ్ల పాలనలో జరి గిన అభివృద్ధినిమా వెంట వస్తేప్రతిపక్ష నేతలకు చూపిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి సూచించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం అర్బన్ నియోజకవర్గ పరిధి లోనా నారాయణ పురం పంచాయితీలో సాయంత్రం నగరంలోని 18, 19 డివిజన్ల పరిధిలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి పర్యటించి ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తీసుకొచ్చిన సమస్య లను సచివాల యాల పరిధిలో ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి ప్రాధా న్యత ఇచ్చి త్వరితగతిన ఆయా సమస్యలను పరిష్కరి ంచాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. 2014 నుంచి 19 వరకు టీడీపీకి చెందిన ప్రజా ప్రతినిధులు అధికారంలో ఉన్నప్పటికీమాటలు చెప్పారు తప్పా చేతల్లో ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టలేక పోయా రని విమర్శించారు. అందుకు భిన్నంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహ న్‌రెడ్డి మూడున్నరేళ్ల కాలంలోనే అనం తపురం నగరంలో రూ. 600 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిం దన్నారు. అదే విధంగా అర్బన్‌కు ధీటుగా నాలుగు పంచాయి తీలపరిధిలో కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతోందన్నారు. కానీ ప్రతిపక్ష నేతలు ఎన్నికలు సమీప స్తున్న తరుణంలో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అర్బన్ నియోజ కవర్గంలో అభివృద్ధి జరగడం లేదని ప్రచారం చేస్తున్నారని, మా వెంట వస్తే అభివృద్ధి చూపిస్తామన్నారు. గత టీడీపీ పాల నలో నేటి వైసీపీ పాలనలో ఏ హయాంలో అభివృద్ధి జరిగిందో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని టీడీపీ నేతలు ఓట్ల కోసం ఎన్ని కుయుక్తులు పన్ని నా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల వద్దకు వె ళ్తుంటే ఏ కుటుంబాన్ని కలిసినా తమకు సంక్షేమ పథకాలు అం దుతు న్నాయని ఆనందంగా చెబుతున్నారని ఇంతకంటే ప్రజలకు, ప్రజా స్వామ్యా నికి నిదర్శనం ఏ ముటుందని ఎమ్మెల్యే అనంత పేర్కొన్నారు. మరోవైపు ఇదేం ఖర్మ కార్యక్ర మానికి వెళ్తున్న టీడీపీ నేతలను చూసి మాకు మేలు చేస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తున్న టీడీపీనేతల వైఖరిని చూసిప్రజలే ఇదేం ఖర్మ అని అసహించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ నేతలు ఎన్ని కుట్రలుకు యుక్తులు చేసినా ప్రజలు మరోమారు 2024 ఎన్నిక ల్లో వైసీపీ ప్రభుత్వానికే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆయా కార్యక్ర మాల్లో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, మార్కెట్‌యార్డు చైర్మన్, వైసీపీ నేతలు చింతా సోమ శేఖర్‌రెడ్డి, మహిళా విభాగం, మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, కార్పోరే టర్లు ముంతా జ్‌బేగం, బాలాంజినేయులు, సైఫుల్లాబేగ్, నరసింహులు, సంపంగి రామాంజినేయులు, పలు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, శ్రీదేవి, వైసీపీ నేతలు ఉమ్మడి మధన్ మోహన్‌రెడ్డి, ఉమ్మడి జగన్‌మో హన్‌రెడ్డి, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, నల్లప్ప రెడ్డి, కాగజ్‌ఘ ర్‌రిజ్వాన్, మల్లెల వేణుగోపాల్, డి.మధన్ మోహన్‌రెడ్డి, ఖాజా, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

చిన్నారులతో ఆప్యాంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే అనంత

రాయలసీమ గర్జన పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే

కదిరి, డిసెంబర్ 4, ప్రభాతవార్త : కర్నూలు ఎస్టీ, బిసి మైదానంలో జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించే రాయలసీమ గర్జన పోస్టర్లను ఎమ్మెల్యే సిద్ధారెడ్డి విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వికేంద్రీకరణలో భాగంగా మూడు రాజధానుల బిల్లులను పెట్టడం జరిగిందన్నారు. ఉత్తరాంధ్రలో పరిపాలనా రాజధాని, అమరావతి శాసనసభ రాజధాని, సీమలో న్యాయరాజధాని ఏర్పాటు చేస్తే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్న ఉద్దేశ్యంతో ముఖ్య మంత్రి జగన్ వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారన్నారు. వికేంద్రీకరణకు మద్దతుగా జేఏసి రాయలసీమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గర్జనకు వైఎస్సార్ కాగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. కావున వైఎస్సార్ పార్టీ శ్రేణులు గర్జనకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, సర్పంచ్‌లు కుర్లి శివారెడ్డి, రవీంద్ర, దేవేంద్ర, నరసింహ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

ఉరుసు ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

- ఘన స్వాగతం పలికిన స్థానికులు

ఉరవకొండ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన శ్రీ దర్గా హోన్నూరు స్వామి 37వ ఉరుసు మహోత్సవంలో ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే గ్రామానికి చేరుకోగానే స్థానికులు, టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దర్గాలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా దర్గా కమిటీ పెద్దలు ఆయన్ను ఘనంగా సన్మానించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

హొన్నూరుస్వామిను దర్శించుకొంటున్న ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్

ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు స్వాగతం పలుకుతున్న స్థానికులు

ఘనంగా మార్కాండేయ స్వామి దేవాలయంలో కుంబాభిషేకం

- ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

పట్టణంలోని మార్కెట్ వీధిలో గల భక్త మార్కాండేయ స్వామి దేవాలయంలో 5వ రోజు శనివారం అర్చకులచే కుంభాభిషేకం, కుంభ వాహనం, ఆరాధనం, గోకన్య, మంగళ ద్రవ్య దర్శ సంహారతి, ఆచార్య బహుమానం, యజమాన ఆశీర్వచనం, విశ్వకేశాన ఆరాధనము, పుణ్యాహవాచనము, అగ్ని ప్రణయం, కుభారాదనం, మహాశాంతి అభిషేకం, మూర్తి హోమం తదితర కార్యక్రమాలు మంగళ, వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య, శ్రీ పద్మశాలియ బహుత్తమ సంఘం అధ్యక్షులు జక్కా చిన్న సింగరయ్య, ఉపాధ్యక్షులు జింకా రామాంజినేయులు, ప్రధాన కార్యదర్శి జంక చిన్నప్ప, కమిటీ కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో మార్కాండేయ స్వామి దేవాలయంలో కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. కుంభాభిషేకం కార్యక్రమంలో ధర్మవరం ఎమ్మెల్యే పాల్గొన్నారు. 25 మంది పురోహితులచే పూజా కార్యక్రమాలను ఘనంగా భక్తాదుల నడుమ నిర్వహించారు. పద్మశాలిల కులదైవంగా పూజింపబడుతూ చేనేత కుటుంబాల కొంగుబంగారమైన శ్రీభద్రావతి సమేత శ్రీభావన రుషిం ద్రుల వారి దేవాలయంలో ఆలయ శిఖర, గర్భాలయ, ముఖ మండప, రాజా గోపురముతో సర్వాంగ సుందరంగా కమటీ ఆధ్వర్యంలో చేయించడం జరిగింది. తదుపరి గ్రామోత్సవము, అగ్ని ప్రణయం అర్చకులు నిర్వహించరు. అనంతరం శ్రీ అన్నమయ్య సేవా మండలి వారి ఆధ్వర్యంలో పొరాల పుల్లయ్య శిష్య బృందం ఆధ్వర్యంలో అన్నమాచార్య సంకీర్తన గానసుధ అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో సంగం ఉపాధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు సమన్వయ కమిటీ సభ్యులు, సహాయ కార్యదర్శిలు, కార్యనిర్వహక సభ్యులు, ప్రచార కార్యదర్శిలు, డైరెక్టర్లు, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న యంయల్ప కేతిరడ్డి

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే గగ్గోలు పెడుతున్న ప్రతిపక్షనేతలు

- వైకాపా అధికారంలోకి వచ్చాక పుష్టిగా వరుణదేవుడి అండ - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువు, డిసెంబర్ 04, ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు 'ఇదేం ఖర్మ' అంటూ గగ్గోలు పెడుతున్నారని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని మార్కెట్ యార్డు నందు నల్లమాడ మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ మరియు కమిటీ మెంబర్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. తొలుత నాలుగు రోడ్ల కూడలిలోని వైఎస్ఆర్ విగ్రహంకు పూలమాలలు వేసి బాణా సంచాపేలుస్తూ కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగ తంపలికారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. అక్కడి నుండి ర్యాలీగా మార్కెట్ యార్డు వరకు భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే వేదిక వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మార్కెట్ యార్డు ఛైర్మ న్‌గా ఓడిసి మండలానికి చెందిన చ